01ATP13F_01ATP13F.qxd 13-09-2025 PM 11:29 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 పేజీలు : 04


# సత్యసాయి జిల్లాతో అవినాభావ సంబంధం ఉంది : జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్



పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న నూతన జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

- ఘనంగా పదవి బాధ్యతలు స్వీకరణ

**శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**

సత్యసాయి జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తన కుమార్తె విద్యాభ్యాసం కూడా ఇదే ప్రాంతంలో జరిగిందని జిల్లా నూతన కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. ఆయన శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నూతనంగా జిల్లా కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను పలువురు అధికారులు, సిబ్బంది పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరులతో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తాను పార్వతీపురం మన్యం జిల్లా నుండి కలెక్టర్ గా బదిలీ అయి శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించానన్నారు. సత్య సాయిబాబా శతజయంతి వేడుకలను కూడా విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కర్ణాటక రాష్ట్రానికి సమీపంలో ఉండి వెనుకబడిన శ్రీసత్యసాయి జిల్లాను అన్ని విధాల ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ముందుకు తీసుకెళ్లి జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేస్తానని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లా అయిన సత్య సాయి జిల్లాలో పారిశ్రామిక రంగానికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో పరిశుభ్రత, నీటి సరఫరా, విద్యుత్, జల సంరక్షణ, ఆరోగ్యము విద్య తదితర ప్రధానమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత సమర్థంగా అమలు చేసి ప్రజలకు చేరవేయడమే తన ముఖ్య లక్ష్యంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు, అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తూ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తానని కలెక్టర్ తెలిపారు. ప్రతి పౌరుడికి అవసరమైన సేవలను త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తామని, సేవాభావంతో, పారదర్శకంగా పని చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు.పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులను, సిబ్బందిని పరిచయం చేసుకుని, పరిపాలనను సమర్థంగా నడిపేందుకు అందరూ సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్ఓ రామసుబ్బయ్య, ఆర్డీవోలు సువర్ణ, మహేష్, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, జిల్లా అధికారులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ ఓ.ఆనంద్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు చేపడుతున్న నూతన కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ శనివారం మధ్యాహ్నం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ దేవుని పటానికి నమస్కరించారు. తదనంతరం నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పెన్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆర్డీవోలు వసంత బాబు, శ్రీనివాస్, కేశవ నాయుడు, కలెక్టరేట్ సెక్షన్ల సుపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి రియాజుద్దీన్, వసంతలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన కలెక్టర్ కు జిల్లా సమస్యల మాఅనంతపురం జిల్లా వ్యాప్తంగా సామాన్య ప్రజలకు రైతులకు కలెక్టరేట్ కార్యాలయం లోని సిబ్బందికి గతంలో ఇక్కడ పనిచేసిన కలెక్టర్ న్యాయం చేయడంలో విఫలమయ్యారు. బాధ్యతలు చేపట్టినప్పటినుండి ప్రజాప్రతినిధుల కనుసైగల్లో ఆయన విధులు నిర్వహించారని విమర్శలు వెల్లువొత్తాయి . కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంవత్సర కాలంగా ప్రమోషన్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రజా సమస్యల వేదికల్లో సమస్యలు పరిష్కరించమని గ్రామీణ ప్రాంతాల నుండి అనేకమంది మహిళలు బలహీనవర్గాల రైతులు తమ ఆవేదనను ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కలెక్టర్ తేనె పూసిన కత్తిలాగా మాటలు చెప్పాడు గాని న్యాయం చేయలేకపోయాడని అనేక కార్మిక సంఘాలు పలు రకాల విమర్శలు చేస్తున్నారు. అలాగే ఓ ప్రజా ప్రతినిధి ఒక జిల్లా అధికారిని బహిరంగంగా మాటల యుద్ధంతో దాడి చేసిన కలెక్టర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదనే అంశం జిల్లా వ్యాప్తంగా అధికారులలో ఆవేదన వ్యక్తం అయింది. ప్రస్తుతం నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఓ ఆనంద్ అయినా సామాన్య ప్రజలకు అటు కార్యాలయంలోని సిబ్బందికి న్యాయం చేస్తారని ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్

**శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి**



నూతన ఎస్పీ సతీష్ కుమార్

శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్ నియమితులయ్యారు. సతీష్ కుమార్ తమిళనాడుకు చెందిన 2015 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఆయన బి టెక్ బయోటెక్నాలజీ చదివి గ్రూప్2 కి ఎంపికై తమిళనాడు ట్రెజరీ డిపార్ట్మెంట్‌లో రెండున్నర సంవత్సరాలు పనిచేశారు. 5వ ప్రయత్నంలోనే ఐపీఎస్ సాధించారు. చింతపల్లి అదనపు ఎస్పీగా, నర్సీపట్నంలో ఓఎస్డీగా, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా పనిచేశారు. యువత ఉపాధి కోసం మంచి కార్యక్రమాలు చేయడమే కాకుండా ఫ్రెండ్లీ పోలీస్ పోలీసింగ్‌కు ఆయన ఖ్యాతి గడించినట్లు తెలుస్తున్నది. అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం, గంజాయి రవాణా మరియు రౌడీయిజానికి వ్యతిరేకంగా ఆయన అచంచలమైన వైఖరి ఆయనకు గణనీయమైన ప్రజా మద్దతును సంపాదించి పెట్టినట్లు తెలుస్తున్నది. . నాకాబంది తనిఖీలు, పోలీస్ స్టేషన్ కార్యకలాపాల సమీక్షతో కలిపి, నేర కార్యకలాపాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించినట్టు తెలుస్తున్నది. . అదనంగా, జిల్లాలో మహిళల భద్రతను బలోపేతం చేయడంలో ఆయన చురుకైన విధానం ఆయన పదవీకాలంలో అత్యంత ప్రశంసనీయమైన అంశాలలో ఒకటి. "మహిళ...మీ కోసం" (మహిళల కోసం...మీ భద్రత) చొరవ ద్వారా, ఆయన మహిళలకు 24 గంటలూ రక్షణ కల్పించారు, ప్రత్యేక హెల్ప్‌లైన్ (97 4641 4641)ను ప్రారంభించారు, ఇది ఈవ్‌టీజింగ్ మరియు ర్యాగింగ్ వంటి నేరాలను ఎదుర్కోవడంలో స్పష్టమైన ప్రభావాన్ని చూపింది. సతీష్ కుమార్ సైబర్ నేరాల రంగంలో కూడా గణనీయమైన నాయకత్వాన్ని ప్రదర్శించారు, తప్పుడు సమాచారం వ్యాప్తిని నియంత్రించడానికి మరియు హానికరమైన సోషల్ మీడియా కార్యకలాపాలను నియంత్రించడానికి శ్రద్ధగా పనిచేస్తున్నారు. అతని ప్రయత్నాలు మాదకద్రవ్యాలు మరియు మద్యం ప్రమాదాలపై సమాజ విద్యకు విస్తరించాయి, ఈ సామాజిక ముప్పుల నుండి ప్రజలను రక్షించడానికి అవగాహనను ప్రోత్సహిస్తున్నాయి. "వర్ధి" వంటి తన ఔట్రీచ్ కార్యక్రమాల ద్వారా, సతీష్ కుమార్ పోలీసులు మరియు గ్రామీణ సమాజాల మధ్య అంతరాన్ని తగ్గించారు.బాలల రక్షణ (పోక్సో) మరియు హత్యలకు సంబంధించిన కీలక కేసులలో శాస్త్రీయ దర్యాప్తు మరియు త్వరిత చట్టపరమైన చర్యలపై ఆయన దృష్టి సారించిచ్చినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలతో సంబంధం ఉన్న తప్పిపోయిన వ్యక్తుల కేసులకు ఆయన సత్వర స్పందన బాధిత కుటుంబాలకు సకాలంలో న్యాయం చేసినట్లు తెలుస్తున్నది. ఎస్పీ సతీష్ కుమార్ నాయకత్వం గుంటూరులో పోలీసింగ్‌ను చూసే విధానంలో గణనీయమైన మార్పుకు దారితీసినట్లు తెలుస్తున్నది.శాంతిభద్రతలను పునరుద్ధరించడానికి ఆయన చేసిన ప్రయత్నాలు, పోలీసుప్రజా సంబంధాలను పెంచడంపై ఆయన దృష్టి సారించడంతో, ఆయనకు అన్ని వైపుల నుండి ప్రశంసలు లభించినట్లు తెలుస్తున్నది.

# క్రీడలలో జిల్లా ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో రావాలన్నదే ఆర్డిటి ఆకాంక్ష




రాయలసీమ క్రికెట్ మైదానాన్ని ప్రారంభిస్తున్న మాంఛోఫెర్రర్

: ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛోఫెర్రర్
- ఘనంగా రాయలసీమ క్రికెట్ మైదానం ప్రారంభం
- హాజరైన సీనియర్ క్రీడాకారులు

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

అంతర్జాతీయ స్థాయిలో క్రీడలతలో అనంతపురం జిల్లా క్యాతి పొందాలన్నదే ఆర్డిటి ఆకాంక్ష అని ఆర్డిటి ప్రోగ్రామ్‌డైరెక్టర్ మాంఛో ఫెర్రర్ పేర్కొన్నారు. అనంతపురం స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయలసీమ క్రికెట్ మైదానాన్ని అధికారికంగా ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఛోఫెర్రర్ శనివారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాంఛోఫెర్రర్ మాట్లాడుతూ.. గతంలో జిల్లాలో అనేక మంది క్రీడాకారులు రాణించినప్పటికీ సరైన క్రికెట్ మైదానాలు వారికి అందుబాటులో ఉండేవి కాదన్నారు. క్రికెట్ క్రీడాకారుల సౌకర్యార్థం ఆర్డిటి ఆధ్వర్యంలో గతంలో ఒక మైదానాన్ని ఏర్పాటు చేయగా, ప్రస్తుతం మరో మైదానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా మైదానాలకు అనంతపురం క్రికెట్ మైదానం, రాయలసీమ క్రికెట్ మైదానాలుగా పేరు పెట్టడం జరిగిందన్నారు. ఆర్డిటి ఆధ్వర్యంలో క్రికెట్ మైదనాఆలు ఏర్పాటు చేయడం జరిఇందని, వీటిని ముందుకు తీసుకెళ్లి నడిపించాల్సిన బాధ్యత ఏడిసిఏతోపాటు క్రీడాకారులపై ఉందన్నారు. ఆర్డిటి క్రీడా మైదాన చరిత్రలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఏకైక క్రీడాకారిణి అనుష అని కొనియాడారు. ఆమె అంకితభావం, కృషితో తన లక్ష్యాలను విజయవంతంగా సాధించిందన్నారు. జిల్లాలో క్రికెట్ అభివృద్ధి ప్రోత్సహించడానికి సీనియర్ క్రీడాకారులు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. ఏడిసిఏ అధ్యక్షులు పిఎల్ ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ కార్యవర్గ ఆధ్వర్యంలోఆర్డిటి క్రీడా మైదానం వేడుకగా దిలీప్ ట్రోఫీ వంటి మ్యాచ్‌లు జరగడం ఆనందంగా ఉందన్నారు.

భారతజట్టు మహిళా క్రికెటర్ అనుష మాట్లాడుతూ.. జాతీయ జట్టుకు తాను ఎంపిక కావడానికి ఆర్డిటినే కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏడిసిఏ కార్యదర్శి భీమలింగారెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి అనుషకి లక్ష రూపాయల చెక్కును మాంఛోఫెర్రర్ చేతులు మీదుగా అందించారు. అనంతరం సీనియర్ క్రీడాకారులు మధ్య నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహ భరితంగా సాగింది. ఈ సందర్భంగా పలువురు సీనియర్ క్రీడాకారులు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల తర్వాత సీనియర్ క్రీడాకారులంతా ఒక చోట కలవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రికి అనంతపురం అభివృద్ధిపై ఎంపి అంబికా లక్ష్మినారాయణ వినతులు

**అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో**



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అనంతపురం జిల్లా అభివృద్ధి కార్యక్రమాలపై వినతిపత్రాలు అందజేస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్-సూపర్‌హిట్ విజయోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ అనంతపురం జిల్లా ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఐదు వినతిపత్రాలు అందజేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో మాట్లాడుతూ.. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ పొడిగింపు, అనంతపురం వర్షాభావ ప్రాంత రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని 10 ఎకరాల కంటే ఎక్కువ భూమి కలిగిన రైతులకు కూడా గరిష్ఠంగా 10 ఎకరాల వరకు 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ వర్తింపచేయాలి, గుత్తి కోటను సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డిజిటల్ టెక్నాలజీలతో కూడిన అమ్యూజ్‌మెంట్ హెరిటేజ్ పార్క్ ఏర్పాటు చేయాలి, దీని ద్వారా రాయలసీమ వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసి, ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు. థిమ్మాంచర్ల ఎఫ్‌సిఐ గోడౌన్ల వినియోగం 2000 కుటుంబాల జీవనోపాధిని కాపాడేందుకు, థిమ్మాంచర్లలోని ఎఫ్‌సిఐ గోడౌన్లను పీడీఎస్ కోసం మళ్లీ వినియోగించాలనీ, దీంతో స్థానిక కార్మికులు ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారని వివరించారు.

**అనంతపురంలో కార్గో ఎయిర్‌పోర్ట్ :**

అనంతపురంలో కార్గో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయాలని ఎంపీ గారు సూచించారు. దీని ద్వారా పండ్ల ఉత్పత్తి, వ్యవసాయ పంటలు, పరిశ్రమల ఉత్పత్తులు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు వేగంగా చేరుకోవడమే కాకుండా, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని చెప్పారు.

**అనంతపురం నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ :**

నగర అభివృద్ధి, ప్రజా ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా అనంతపురం పట్టణంలో ఆధునిక అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని వినతి చేశారు. దీని ద్వారా నీటి నిల్వలు, కాలుష్యం తగ్గి పట్టణం మరింత శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందని తెలిపారు. వీటిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు.

# పీఏబీఆర్ నీటిమట్టం 4.639 టీఎంసీలకు చేరిక..!



- డ్యాంలోకి 425 క్యూసెక్కుల మేర కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

**ఉరవకొండ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు సాగు, తాగునీటిని అందిస్తున్న డాక్టర్ కె.ఎస్.పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్) నీటి మట్టం శనివారం నాటికి 4,639 టీఎంసీలకు చేరింది. డ్యాం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మిదేవి, రేణుక తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...గతనెల 1వ తేదీ నుంచి డ్యాంలోకి బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి జలాశయం నుంచి కృష్ణా జలాలు చేరుతుండగా అదేనెల 2వ తేదీ నుంచి ఉరవకొండ మండలం మోపిడి గ్రామంవద్దగల హెచ్ఎల్‌సీ లింక్ ఛానల్ నుంచి తుంగభద్ర జలాల చేరిక మోదలైన విషయం తెలిసిందే. పీఏబీఆర్ జలాశయం నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు (443.000 మీటర్లు) కాగా ప్రస్తుతం 4.639 టీఎంసీలకు (434.450 మీటర్లు) చేరిందని వారు తెలిపారు. డ్యాంలోకి హెచ్ఎల్‌సీ ద్వారా మోపిడి లింక్ ఛానల్ నుండి తుంగభద్ర జలాలు 258 క్యూసెక్కులు, హంద్రీనీవా కాలువ ద్వారా జీడిపల్లి జలాశయం నుండి కృష్ణా జలాలు 167 క్యూసెక్కులు చేరుతున్నాయన్నారు. డ్యాం నుండి కుడి కాలువ, విద్యుత్ ఉత్పత్తి, తాగునీటి అవసరాలు తదితరాలు కలిపి 130 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో కొనసాగుతోందని వివరించారు.


తీరని వేదన..ఆగని ప్రదక్షిణ

లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం - హైకోర్టు న్యాయమూర్తి రామకృష్ణప్రసాద్

జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి

వైసీపీ దుష్ప్రచారాలు నమ్మవద్దు.. ఎమ్మెల్యే పరిటాల సునీత

4 >>


# నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఘన స్వాగతం

పలువురు అధికారులు పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు

**అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం మధ్యాహ్నం అనంతపురం చేరుకున్నారు.

నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, తహసీల్దార్ హరికుమార్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, తదితరులు పూలమొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.













02ATP13_02ATP13.qxd 13-09-2025 PM 11:33 Page 1



## విద్యారంగ, ఆర్థిక సమస్యలపై యాత్ర

-17న గోరంట్లలో యుటిఎఫ్ రణభేరి

- యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్



పోస్టర్లను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

గోరంట్ల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు, సంబంధించిన విద్యారంగ సమస్యలు, ఆర్థిక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్న డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించే రణభేరిని విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జిల్లా కార్యదర్శి కిష్టప్ప, సీనియర్ నాయకులతో కలిసి గోరంట్ల యుటిఎఫ్ జోన్ ఆధ్వర్యంలో రణభేరి గోడ పత్రికలను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రణభేరి కార్యక్రమం ఈ నెల 17వ తేదీన సత్యసాయి జిల్లా పెనుకొండలో ప్రారంభమై గోరంట్ల మీదుగా సాయంత్రం కదిరిలో ముగింపు వుంటుందని తెలియచేశారు. గోరంట్లలో జరిగే యుటిఎఫ్ రణభేరి కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, గోరంట్ల మండల అధ్యక్షులు మురళి, ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, శ్రీధర్‌రావు, కిష్టప్ప, రామకృష్ణ, నగేష్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

గోరంట్ల, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త



కన్వీనర్ చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖామంత్రి ఎస్.సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని వన్నప్పనగర్‌లో 5 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం నెంబర్-1 గా దూసుకుపోతోందని, గుంతల రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, మంత్రి ఆదేశాలతో గోరంట్ల మండలంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం ముమ్మరంగా జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి, మౌళిక వసతులు కల్పించడం జరుగుతోందన్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి, టిడిపి మండల నాయకులు నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, సర్పంచు సరోజ నాగేనాయక్, మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, మాజీ సర్పంచు నరేష్‌కుమార్, ఉత్తమరెడ్డి, షేక్‌అజ్మతుల్లా, సహకార సంఘం చైర్మన్ చందమూరి గోపాల్‌రెడ్డి, పాయల రమణ, రవిమోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, సహకార సంఘం డైరెక్టర్ నబీరసూల్, దేవాంగం శ్రీనివాసులు, రవినాయక్, పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, జయరామ్, కురుబ మహేంద్ర, మల్లికార్జున, శ్రీనివాసులు, వన్నప్ప, బాలకృష్ణ, ఉత్తప్ప, గంగంపల్లి సుబహన్, మామిడికాయల హరిప్రసాద్, రోహిత్, శ్రీకాంత్, మాలపల్లి మహమ్మద్, నాగేంద్ర, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులకు ఘన సన్మానం



వైసీపీ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

సోమందేపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

నియోజకవర్గ చేనేత వీవర్స్ అభివృద్ధి చైర్మన్ డిసి అశోక్, బూత్ ఇంచార్జ్ ఇమాంవలి, మహిళ నాయకురాలిగ గాజుల మణెమ్మను వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాలతో వీరిని ఏకగ్రీవంగా నియమించారు జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ, ఈ సందర్భంగా శనివారం సోమందేపల్లి పట్టణ అధ్యక్షుడు గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు గట్టా మంజు ఆధ్వర్యంలో డిసి అశోక్, ఇమాంవలి, గాజులమనెమ్మ ఇళ్లల్లో శాలువాతో, పూలమాలలు తో, సన్మానించారు అభినందనలు తెలియజేశారు స్వీట్లను పంచి పెట్టుకున్నారు వైసీపీ శ్రేణులు, ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సాయిరాం, గూడూరు రమేష్, మండల ఉపాధ్యక్షుడు శ్రీరాములు, బండా శివ, సెల్ మండల ఉపాధ్యక్షుయుడు చంద్రనాయక్, వార్డు మెంబర్ మురళి, మండల కార్యదర్శులు ఆదినారాయణరెడ్డి, మహేష్, రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చెరువుకట్టను పరిశీలించిన ఇరిగేషన్ ఏఈ



సోమందేపల్లి చెరువుకట్ట భద్రతపై పరిశీలన

సోమందేపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక సోమందేపల్లి చెరువు డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ తో కలిసి శనివారం చెరువుకట్టను పరిశీలించిన ఇరిగేషన్ వినోద్ కుమార్. ఇప్పటికే చెరువు కట్టకు అటు ఇటు ఉన్న ముళ్ల కంపలను తొలగించారు. ప్రస్తుతం చెరువులో తూము పనులు, చెరువు కట్టపై మట్టి తోలడం, పొలాలకు వెళ్లే కాలువను మరమ్మతులు వంటి పనులను పరిశీలించారు. వీటికి సంబంధించి ఎస్టిమేషన్ తయారుచేసి త్వరలోనే వీటి కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఏఐ నాయకులకు తెలిపారు. త్వరలోనే నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసి పొలాలకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఏఈ ని నీరుగంటి చంద్రశేఖర్ కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వడ్డే సురేష్, త్రిమన్ కమిటీ సభ్యులు క్రిష్టప్ప, బాబయ్య, మహేంద్ర, నాయకులు మద్దిలేటి, అన్సర్, షాషావలి, గాజుల గోపి పరంధామ, వేణు మండల జనసేన కన్వీనర్ జబీ వుల్లా తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

ట్రాన్స్ కో మండల ఏఈ కొండారెడ్డి

కనగానపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలో నేడు ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మండలంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ధర్మవరం మెయిన్ సప్లై లో పని ఉండడం వల్ల ఈ అంతరాయం ఏర్పడిందని మండల ప్రజలు, రైతులు సహకరించాలని ట్రాన్స్ కో మండల ఏఈ కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన కలెక్టర్ ను కలిసిన సోషల్ వెల్ఫేర్ అధికారి జి.రెడ్డి బాలాజీ

కొత్తచెరువు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



నూతన కలెక్టర్ శ్యాంప్రసాద్ కి పూల మొక్క అందజేస్తున్న సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రెడ్డి బాలాజీ

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు రాష్ట్రంలో 12 మంది కలెక్టర్లను బదిలీ చేయడం జరిగింది వాటిలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా నూతన కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా డీఎస్సీ డబ్ల్యూ ఇఓ జి రెడ్డి బాలాజీ నూతన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజీ మార్గం ద్వారా త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవచ్చును

- జడ్జి ఆర్.అశోక్‌కుమార్



కేసులను పరిష్కరిస్తున్న జడ్జి ఆర్.అశోక్‌కుమార్

మడకశిర సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక కోర్టు ఆవరణంలో శనివారం జరిగిన జాతీయ లోక్‌అదాలత్‌లో భాగంగా జడ్జి ఆర్.అశోక్‌కుమార్ లోక్ అదాలత్‌లో ఈశనివారం ఎన్ఎల్ఎ 100 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఎక్సైజ్ కేసులు 65 నుండి రూపాయలు 4,18,875 లు జరిమానా విధించినారు. క్రిమినల్ కేసులు 19 నుండి రూపాయలు 26,000లు, ఎస్‌టిసి కేసులు 12 నుండి రూపాయలు 11,500 లు, సివిల్ కేసులు 05 నుండి రూపాయలు 1,00,000 జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయర్లు గోపినాథ్, విజయభాస్కర్, త్రిలోక్‌నాథ్, లోకేష్, హనుమంతరాయప్ప మరియు కోర్టు సిబ్బంది హాజరయ్యారు.

## బొజ్జగణపయ్య చల్లగా గంగమ్మ ఒడిలోకి

- ప్రసాదాన్ని వితరణ చేసిన జడ్పిటిసి



గణపతి పూజకు హాజరైన వివిధ పార్టీల నాయకులు

అగళి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ప్రసాదాన్ని వితరణ చేస్తున్న జడ్పిటిసి

మండల కేంద్రమైన అగళి ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి నిమజ్జనోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. గణపయ్యను వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ముఖ్యంగా యువత కేసరి కండువాలను, నుదిట తిలకంను ధరించి, గణపతిపై పాటలు పాడుతూ నృత్యాలు చేసిన దృశ్యం పలువురిని ఆకట్టుకుంది. తెలుగుదేశం, బిజెపి, జనసేన, వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు నిమజ్జనంలో పాల్గొన్నారు. వారిని ఆలయ మండలివారు పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. గణపయ్యకు మహా మంగళహారతి చేసిన అనంతరం తీర్థాన్ని అందించారు. పార్వతి పుత్ర గౌరి తనయ ఈశ్వర తనయ వెళ్లిరా అంటూ బైబై గణపతి అంటూ వీడ్కోలు పలికారు. జడ్పిటిసి ఉమేష్ అన్నప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు.

## ఎట్టికేలకు రామాపురం ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడిని నియమించిన ఎంపీడీవో



దూది జయ రామాంజనేయులు

తాడిమర్రి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని రామాపురం గ్రామపంచాయతీ ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు (ఫీల్డ్ అసిస్టెంట్)గా దూది జయ రామాంజనేయులు నియమితులయ్యారు. ఈ మేరకు ఎంపీడీవో వెంకట రంగారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దూది జయ రామాంజనేయులు మాట్లాడుతూ మండల అధికారులు మరియు కూటమి నాయకులు కలిసి తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న నాయకులు మరియు ప్రజల సహాయ సహకారాల తో గ్రామములో ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకంలో పని దినాలను కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. తమకు ఉపాధి హామీ క్షేత్ర సహాయకునిగా అవకాశం కల్పించిన కూటమి నాయకులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని రామాపురం గ్రామ పంచాయితీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## తోపుదుర్తి భాస్కర్ రెడ్డి మృతి చెందడం పార్టీకి తీరని లోటు

- కట్టకిందపల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

అనంత ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ తోపుదుర్తి కవిత భర్తఅయినవైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందడం తో వైఎస్ఆర్సిపి ఒక మంచి నాయకున్ని కోల్పోవడం జరిగిందని, ఆయన మృతితో పార్టీకి తీరని లోటు కలిగిందని కట్ట కింద పల్లి గ్రామ సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన మృతికి సంతాపం తెలియజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని కోరుకోవడం జరుగుతుందన్నారు.



సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్ రెడ్డి

## జిల్లా కోర్టు కాంప్లెక్స్ నిర్మాణ స్థల కేటాయింపులో చొరవ చూపండి

- హైకోర్టు జడ్జికి పుట్టపర్తి బార్ వినతి



రాష్ట్ర హైకోర్టు జడ్జితో జడ్జీలు, న్యాయవాదులు

పుట్టపర్తి టౌన్,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

పుట్టపర్తి కేంద్రంగా సత్యసాయి జిల్లా కేంద్రం లో జిల్లా కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణాలకు అవసరమైన స్థల కేటాయింపులో చొరవ చూపాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి రామకృష్ణ ప్రసాద్ కు పుట్టపర్తి బార్ వినతించింది. శనివారం సత్యసాయి మహాసమాధి దర్శనార్థం ప్రశాంతినిలయం విచ్చేసిన హైకోర్టు జడ్జిని పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి ఆధ్వర్యం లో బార్ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రధానంగా పుట్టపర్తి అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లు తోందనీ వివరించారు. పుట్టపర్తి కేంద్రంగా జిల్లా కోర్టు కాంప్లెక్స్ భవనాల నిర్మాణం కొరకు రైల్వే స్టేషన్ ఎదురుగా స్థలం జిల్లా అధికార యంత్రాంగం గుర్తించిందని వివరించారు. సదరు స్థలం జిల్లా కోర్టు కాంప్లెక్స్ భవన నిర్మాణాలకు అనువుగా ఉంటుందని వివరించారు. ప్రధానంగా సదరు స్థలం ప్రధాన రోడ్డుకు సమీపంలో ఉండడంతో పాటు అన్ని ప్రాంతాలకు చెందిన కక్షిదారులకు చేరువగా రవాణా ఇత్యాది మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా కోర్టు కాంప్లెక్స్ కు గుర్తించిన స్థల సమీపంలోనే జిల్లా కలెక్టరేట్ తదితర కార్యాలయాలు రాబోతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమం లో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డితో పాటు బార్ న్యాయవాదులు అథావుర్ రహమాన్, రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, లెక్కల యధుభూషణ, భారతి రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు. అంతకు మునుపు ప్రశాంతినిలయం చేరుకున్న హైకోర్టు జడ్జి రామకృష్ణ ప్రసాద్ కు ఏ డి జీ శైలజ పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పుట్టపర్తి బార్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.

## ఉపాధ్యాయ,ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి...!

లేదంటే విడుతలవారీగా ఉద్యమాలు చేస్తాం



ధర్మవరం,సెప్టెంబర్ 12(ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మూడవ రోజు ధర్మవరం మండల శాఖ మరియు పట్టణ శాఖల ఆధ్వర్యం లో రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అందుబాటులో లేనందున నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ కు మెమోరాండం సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బికే ముత్యాలప్ప మరియు జిల్లా ఉపాధ్యక్షులు సానే రవీందర్ రెడ్డి, బలరాముడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కాలం పూర్తి అయినా ఉపాధ్యాయ, ఉద్యోగస్థుల సమస్యలు పరిష్కారం చేయక పోవడం దురదృష్టకరం అన్నారు. 12 వ పిఆర్సీ వెంటనే ప్రకటించి, ఐర్ ఇవ్వాలి. పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏ వెంటనే ప్రకటించాలి. రద్దు చేసి వీశీఈ అమలు చేయాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెలించాలి, ఈ హెచ్ ఎస్ పరిమితిని 25 లక్షలకు పెంచాని, అసిస్టెంట్ బుక్స్ విధానం రద్దు చేయాలన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు ధర్మవరం మండల పట్టణ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, గోపి, అంజి నాయక్, బత్తలపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల్ నాగశేషు, చెన్నెకొత్తపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయంచేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారం చేయక పోవడం అన్యాయం అన్నారు. వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని లేకపోతే దశలవారీగా ఉద్యమం చేస్తామన్నారు. అనంతరం మంత్రి సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో జెన్నే నాగప్ప, గోపాలకృష్ణ మారెప్ప నరసింహులు బయన్న వాసుకుమార్, శంకర్ నారాయణ, హేమంత్ బాలయ్య జగదీష్ రవికుమార్ చంద్రుడు చంద్రశేఖర్ లోకేష్ ఆదినారాయణ నరసింహమూర్తి భాస్కర్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వర్షాల కారణంగా రైతుల, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహసిల్దార్ భాస్కర్ రెడ్డి



భాస్కర్‌రెడ్డి

తాడిమర్రి సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త)

బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మండలంలో రాబోవు రెండు మూడు రోజుల్లో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని అందువల్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ భాస్కర్ రెడ్డి మండల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ మేరకు గ్రామాలలో దప్పు కళాకారుల ద్వారా దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో ఏర్పడిన మార్పుల వలన పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వర్షాలు కురిసే సమయంలో ప్రజలు చెట్లు, హోర్డింగులు, టవర్ల కింద ఉండరాదని ముఖ్యంగా పూరిల్లు మరియు పాడుబడ్డ ఇళ్లలో నివాసముంటున్న వారు వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వరద నీరు చేరే అవకాశం ఉన్నందున ఏ సమయంలోనైనా గేట్లు ఎత్తి దిగువకు నీరు వదిలే అవకాశాలు ఉన్నాయని అందుకు చిత్రావతి నది పరివాహక దాడి తోట, తురకవారి పల్లి, నాయన పల్లి ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ అవకాశాలున్నాయని విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా రైతులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## సమగ్ర ఈసీ ప్రచార కార్యక్రమం



సమగ్ర ఈసీ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కంబదూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు శనివారం రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య ఆదేశాల మేరకు రిడ్స్ ఆధ్వర్యంలో సమగ్ర ఈసీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్స్ నియంత్రణపై పాఠశాలలో విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేపట్టారు. సుఖ వ్యాధులు, ఎయిడ్స్, హెచ్ఐవి, టీబీ పై వివరించారు . ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకుండా కలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ మహేష్ , ప్రిన్సిపల్ నాగజ్యోతి, ఏఎన్ఎం గీత , కిరణ్ కుమార్, వరలక్ష్మి రీడ్స్ సిబ్బంది , అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ

పుట్టపర్తి టౌన్,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మాజీ మంత్రి

పేదల ఆరోగ్య భద్రతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,03,969 ల ఆర్థిక చెక్ ను ఎమ్మెల్యే, మాజీ మంత్రి చేతుల మీదుగా అందజేశారు. నియోజకవర్గానికి చెందిన ఇరగరాజుపల్లి శకుంతలమ్మా రూ.17150 లు, ఊటకూరు మల్లమ్మ కు రూ.30,323 లు,నల్లమాడ మండలం యర్రవంకపల్లి అన్నం నరసింహులు రూ.51300 ,ఓడి చెరువు మండలం సున్నం పల్లికి చెందిన వంశీకృష్ణకు రూ.1,05196ల ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ రాజీ కేసులకు చక్కటి పరిష్కారం

- పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్



లోక్ అదాలత్ లో జడ్జి ముజీబ్ పసపల సయ్యద్, న్యాయవాదులు

పుట్టపర్తి టౌన్,సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. శనివారం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన పుట్టపర్తి లో జాతీయ లోక్ అదాలత్ జరిగింది. ఈ సందర్భంగా ఐ పి సి (సిసిలు)అడ్మిన్ తో కలిపి 14 కేసులు, మద్యం సిసి కేసులు 43, ఈపి చెక్ బౌన్స్ మెయింటైన్స్ కేసులు ఒక్కొక్కటి చొప్పున మూడు కేసులు, బాంక్ పిఎల్ సి 4 కేసులతో కలుపుకొని లోక్ అదాలత్ లో 64 కేసులు పరిష్కరించబడ్డాయి.సివిల్ ఎక్సైజ్ క్రిమినల్ ( ఫైన్ అమోంట్) మరియు చెక్ బౌన్స్ బాంక్ ప్రి లిటీగషన్ కింద మొత్తం 1182680 విలువ గల వివిధ తగాదాలు రాజీ మార్గం లో పరిష్కారం కాబడ్డాయి. ఈ జడ్జి మాట్లాడుతూ రాజీ కాదగ్గ కేసులకుచక్కటి పరిష్కార వేదికగా లోక్ అదాలత్ ను అభివర్ణించారు.కేవలం చిన్న పాటి తగాదాలు, మనస్పర్థలు మూలంగా పట్టింపులకు పోయి కేసులు నమోదుచేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు.తద్వార కక్షి దారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాలలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, రాజేంద్రప్రసాద్ రెడ్డి, అతావూర్ రహమాన్,వెంకటరమణప్ప, లెక్కల యదు భూషన్, కృష్ణప్రసాద్,భారతి రెడ్డి, కుంచేపు శ్రీనివాసులు, నాగేంద్ర పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన ఇల్లు తృటిలో తప్పిన ప్రమాదం

బత్తలపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



కూలబడిపోయిన శ్రీరాములు ఇంటి పైకప్పు



బాదితుడు గుజ్జల శ్రీరాములు

ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఇల్లు కారుతోందని భావించి ఇల్లు మరమ్మత్తులు చేస్తుండగా ఉన్న ఫలంగా కూలిపోయిన సంఘటన మండలంలోని అనంతసాగరం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అనంతసాగరం గ్రామానికి చెందిన గుజ్జల శ్రీరాములు తన భార్యతో కలిసి బత్తలపల్లిలో తోపుడు బండిపై కూరగాయలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే ఇటీవల కురుస్తున్న చిన్నపాటి వర్షానికి కారుతుండడంతో మట్టిని తొలగించి చౌవుడు వేయాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా కొందరు గ్రామస్తులను పిలుచుకొని ఇంటిపై ఉన్న మట్టిని తొలగించి కవర్లు వేసి వాటిపైన చౌవుడు వేయాలని పనులు చేస్తున్నారు. ఈ సమయంలో భోజనానికి అందరూ కిందకు దిగివచ్చారు. ఇంట్లో వారు కూడా భోజనం ఏర్పాట్లులో ఉండే వారు కూడా బయటకు వచ్చారు. ఇంతలో ఉన్నఫలంగా ఇంటిపై కప్పు కూలబడిపోయింది. ఇంటిలో సామాగ్రి ధ్వంసమైంది. ఎలాంటి ప్రాణనష్టం లేకుండా అందరూ బయటపడ్డారు. తృటిలో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయమై విఆర్ఓ సాయిప్రకాష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తహసీల్దారుకు అందజేసినట్లు తెలిసింది. కూరగాయలు అమ్ముకుంటూ జీవనం చేసుకుంటున్న తమను ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

## టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిని పరామర్శించిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం,సెప్టెంబర్ 12(ప్రభాతవార్త)

ధర్మవరంలో ప్రమాదానికి గురయ్యి గాయపడ్డ టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశగాల్ల శ్రీనివాసులు జర్నలిస్ట్ కాలనీలో వారి స్వగృహానికి వెళ్లి టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్, ధర్మవరం చేనేత ప్రముఖులు సంద రాఘవ తో పాటు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదంలో గాయపడిన కేశిగాల్ల శ్రీనివాసులు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని మునుపటిలాగా చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ కమతం కాటమయ్య పట్టణ అధ్యక్షులు పరిష సుధాకర్, యువ నాయకులు సంద రాఘవ మైనార్టీ జిల్లా నాయకులు నాగురు హుస్సేన్ పెద్దన్న పురుషోత్తం గౌడ్ కేత శ్రీనివాసులు, యంబ చంద్ర,బొట్టు కిష్ట, రాజన్న,వీరయ్య,సాయి తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు 15న స్పాట్ కౌన్సిలింగ్

రామగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ఆచార్య ఎంజిరంగ వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలోని రామగిరి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు ఈ నెల 15న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు చేసుకోని వారు కూడా ఈ స్పాట్ కౌన్సిలింగ్‌కు నేరుగా హాజరు కావచ్చన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు కౌన్సిలింగ్‌కు హాజరు కావచ్చన్నారు. హాజరయ్యే విద్యార్థులు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం రామగిరి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ..!



రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

రాప్తాడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
రాప్తాడు నియోజక వర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు మండల కేంద్రం లోని రాప్తాడు ఫెడరేషన్ ఎఫ్ పి ఓ షాపునకు 280 బస్తాల యూరియా సరఫరా చేయడం జరిగింది అని వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులకు ఈపాస్ మిషన్ ద్వారా బయోమెట్రిక్ విధానంలో యూ రియా ఇవ్వడం జరిగింది. అల్తాఫ్ అలీ ఖాన్, సహాయ వ్యవసాయ సంచా లకులు, యూరియా పంపిణీ పర్యవేక్షించడం జరిగింది. మండల కన్వీనర్ పంపు కొండప్ప, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగుల కిష్ట, మండల ఉపాధ్యక్షుడు జూటూరు రామకృష్ణ, యూరియా పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు ఈపాస్ మిషన్ ద్వారా బయోమెట్రిక్ విధానంలో యూరియా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. యూరియా అందుబాటులోకి రావడం వలన రైతులు హర్షం వ్యక్తం చేసారు. అదే విధంగా అల్తాఫ్ అలీఖాన్, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో ఆర్ఎస్కె ఇంచార్జి ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించి, గడువు తేదీ 30.09. 2025 నాటికి పంట సాగు చేసే ప్రతి రైతు పంటను నమోదు చేయాలి అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎస్.కృష్ణ చైతన్య, ఏఈఓ సుజిత, ఆర్ఎస్కె ఇంచార్జి గిరిధర్, గంగరాజు, రైతులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు పెంపు మా హక్కు
### - జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్



అమర్ యాదవ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీసీగా ఉన్న బీసీలకు 49 శాతం రిజర్వేషన్ల పెంచుకుండా అన్యాయం జరుగుతుందంటే తమ వర్గాలు ఎంత వెనకబడి పోయమో అర్థం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ అమర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం జేఏసీ కార్యాలయం విలేకరుల సమావేశం లో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. ఎన్నికల అప్పుడు అన్ని రాజకీయ పార్టీలు తమది బీసీ పార్టీ అని, బీసీ రిజర్వేషన్ల పెంపుకు తాము కట్టుబడి ఉన్నామని, ఈ పార్టీలు మావి కాదని, బీసీలే పార్టీకి వెన్నెముకనని, ఇవి మీ బీసీల పార్టీలని తప్పుడు ప్రసంగాలిచ్చి బీసీలతో ఓట్లు వేయించుకొని తీరా అధికారం దక్కాక వారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత బీసీల వైపు కన్నెత్తి చూడరాని ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ఉద్యోగుల పైన జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా బీసీలకు కూడా బీసీ యాక్ట్ చట్టం తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా మన్నారు.

## జీ తెలుగు సీరియల్స్ ఇక నుంచి ప్రతిరోజూ
### - సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు, తప్పక చూడండి




జీ తెలుగు పోస్టర్స్ (ఇమేజ్)

అనంతపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో
తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ముందుండే జీ తెలుగు మరో సర్ప్రైజ్‌తో వచ్చేస్తోంది. ప్రేక్షకుల ఆద రాభిమా నాలతో విజయవంతంగా కొనసాగుతున్న సీరియల్స్‌ను ఇక నుంచి ఆదివారం కూ డా అందించేందుకు సిద్ధమైంది. సోమవారం నుంచి శనివారం వరకు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు ప్రసారమయ్యే సీరియల్స్ అన్నీ సెప్టెంబర్ 7 నుంచి ఆదివారం కూడా ప్రసారం అవుతాయి. నిండు నూరేళ్ల సావాసం, పడమటి సంధ్యారాగం, లక్ష్మీనివాసం, మేఘసందేశం, జయం, చామంతి సీరియల్స్ ఇకనుంచి వారం కూడా తమ అభిమానులను అలరి స్తాయి. మధ్యాహ్నం సీరియల్స్ మాత్రం యథాతథంగా సోమవారం నుంచి శనివారం వరకు వాటి వాటి సమయాల్లో ప్రసారమై ప్రేక్షకులను అలరిస్తాయి .

## కార్యకర్తలకు అండగా టిడిపి !
### - సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ !



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
అనారోగ్య కారణాలతో బాధప డుతున్న రాప్తాడు మండల పరిధి లోని బొమ్మేపర్తి గ్రామానికి చెం దిన హరిజన నారాయణ సతీమణి హరిజన లింగమ్మకి వైద్య ఖర్చు ల నిమిత్తం ముఖ్యమంత్రి సహా య నిధి నుండి మంజూరైన రూ. 75,750/ సీఎంఆర్ఎఫ్ చెక్కు లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా మండల యూత్ కన్వీనర్ రెడ్డి వాండ్ల రాజశేఖర్ రెడ్డి, స్థానిక, మండల నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు అందచేయడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

నల్లమాడ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త,
మండల పరిధిలోని వేళ్ళమద్ది ఎస్సీ కాలనీకి చెందిన నరసింహులు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల టిడిపి నాయకులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చరవాణి ద్వారా ఆ కుటుంబాన్ని పరా మర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుని కుటుంబానికి మండల టిడిపి నాయకులు బుట్టి నాగభూషణం నాయుడు, కోట్ల మంజు నాథ్ రెడ్డి, బయారెడ్డిలు రూ. 5వేలను అందజేశారు. వారి వెంట పూల రామయ్య, రవి, నాగరాజు, అశోక్, డీలర్ నారాయణస్వామి, రహిమాన్, బాల్రెడ్డి తదితరులు ఉన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసిన డిపి ఓ నాగరాజు నాయుడు



జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న

అనంతపురం రూరల్ , సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం నూ త న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను శని వా రం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు మర్యాదపూర్వ కంగా కలిసి ఆయనకు పూల మొ క్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్డీటీ ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరించాలని ఈనెల 15వ తేదీన ర్యాలీ..!
### - ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా, మహిళా అధ్యక్షురాలు వడ్డే లక్ష్మిదేవి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
ఆర్డీటీ సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని ఈనెల 15వ తేదీ తలపెట్టిన ర్యాలీ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ, మండల దివ్యాంగ సమాఖ్య సభ్యులు తరలిరావాలని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు వడ్డే లక్ష్మిదేవి పిలుపునిచ్చింది. బుద్ధి మాంద్యత, మాట వినికిడి లోపం గల పిల్లల స్కూల్లను మూసివేసే విధంగా ఆర్డీటీ ప్రయత్నిస్తోంది. దీనివల్ల ఎంతోమంది పిల్లలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. ఈనెల 15వ తేదీ సోమవారం రోజున ఆర్ట్స్ కాలేజీ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున అన్ని దివ్యాంగ సంఘాల నాయకులు, కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, అనంత, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు సాకే ఆంజనేయులు, షఫీ, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు వసంత కుమార్, కార్యదర్శి రాజేష్, ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరితోపాటు ఆర్డీటీ పరిరక్షణ అఖిలపక్ష కమిటీ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొనడం జరుగుతుంది.

## ఎస్‌వి కళాశాలలో హిందీ దివస్ వేడుకలు




మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ డా.సి.సోమశేఖర్‌రెడ్డి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
స్థానిక ఎస్‌వి డిగ్రీ కళాశాలలో శనివారం హిందీ విభాగం హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రార్థన గీతంతో ప్రారంభమైంది. హిందీ సాహిత్యంలో ప్రముఖ కవుల చిత్రపటాలకు కళాశాల చైర్మన్ డాక్టర్ సి.సోమశేఖర్‌రెడ్డి పుష్పాంజలి సమర్పించారు. వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ యన్‌ఎవి.ప్రసాద్ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. హిందీ ఈ దేశపు రాజభాష అని ఈ భాష నేర్చుకోవడం ప్రతి ఒక్కడికి అత్యంత అవసరమని చక్రధర్‌రెడ్డి పేర్కొన్నారు. హందీ భాషలో దేశ సంస్కృతి ప్రతిభింబిస్తోందని ప్రిన్సిపాల్ యన్.ఎ.వి.ప్రసాద్ తెలియజేశారు. హిందీ విభాగం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాజభాష అయిన హిందీని దేశ భాషగా ప్రజలందరూ స్వీకరించాలని పిలుపునిచ్చారు. హిందీ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీలలో గెలుపొందినటువంటి విజేతలకు బహుమతి పురస్కారం అందజేశారు. సాంస్కృతిక కార్యక్ర మాలలో భాగంగా దేశ భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్ర మంలో కళాశాల ఏఓ శ్రీనాథ్, తెలుగు విభాగ అధ్యక్షులు ఇ.ము రళీధర్, సంస్కృతం విభాగం అధ్యక్షులు ఎ.ఆదెప్ప పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు భోధన, బోధనే తర సిబ్బంది పాల్గొన్నారు. వందన సమర్పణ అనం తరం జాతీయ గీతంతో ఈ కార్యక్రమం ముగించారు.

## పోటుముడిగి గిరిధర్‌కుమార్‌పై దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలి
### - రజక సంఘాల పోరాట సమితి కో కన్వీనర్ న్యాయవాది సి.హనుమన్న

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
కృష్ణాజిల్లా బందర్ మండలం మంగినిపూడి గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన పోటుముడిగి గిరిధర్ కుమార్ అనే ఆర్ఎంపి డాక్టర్‌ను గురువారం రాత్రి జనసేన పార్టీకి చెందిన కొరియర్ శీను మరో 50 మంది జనసైనికులు అతని ఇంటికి వెళ్ళి గిరిధర్ కుమార్‌పై విచక్షణారహితంగా దాడి చేస్తుంటే పక్కనే ఉన్న సతీశ్ అనే దళితుడు ఆ సంఘటన అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తే అతనిని అతని షాపును కూడా ధ్వంసం చేశారని రజక సంఘాల పోరాట సమితి కో కన్వీనర్ న్యాయవాది సి.హనుమన్న తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ యంత్రాంగం కఠినమైన చర్యలను తీసుకొని ఆ కుటుంబాలకు అండగా నిలబడాలని ఈ మీడియా ద్వారా తెలియపరు స్తున్నాం. ప్రజా సంఘాలు మానవతావాదులు వివిధ పార్టీల నాయకులు పై కుటుంబానికి అండగా నిలబడి అన్ని విధాలా న్యాయం చేసేంతవరకు వారికి చేయూతనివ్వాలని కూడా మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు.

## శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రథమ సంవత్సరం విద్యార్థుల లేపాక్షి యాత్ర






లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తున్న ఎస్‌విఐటి విద్యార్థులు

రాప్తాడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కళాశాల ప్రాంగణం నుండి ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఇటీవల లేపాక్షి ఆలయాన్ని సందర్శించారు. ఈ యాత్ర విద్యార్థులకు భారత సంస్కృతి, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలపై అవగాహన కల్పించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వి.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వి.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ..
ఇలాంటి యాత్రలు విద్యార్థులలో చారిత్రక పరిజ్ఞానం పెంపొందించడంలో తోడ్పడతాయి. చదువుతో పాటు వారిలో మానవీయ విలువ లు, సామాజిక అవగాహన పెరిగేలా చేస్తాయి అని పేర్కొన్నారు. లేపాక్షి ఆలయంలోని విఖ్యాత విగ్రహ శిల్పాలు, విశేషమై న నంది విగ్రహం, మరియు భగవంతుని తులాభారం వంటి చారిత్రక కళాఖండాలు విద్యార్థులలో విశేష ఆసక్తిని రేకెత్తించాయి. వీటి వెనుక ఉన్న పురాణాల గురించి అధ్యాపకులు వారికి వివరణ ఇచ్చారు. కళాశాల ఎం.డి. వెన్నెపూస రమాకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.టి.విష్ణువర్ధన్ విద్యా ర్థులతో కలిసి ఈ యాత్రను ప్రారంభించి, వారిని ప్రోత్సహించారు. వారు విద్యార్థు లకు "క్లాస్‌రూమ్ పరిధిలో కాకుండా బయట ప్రపంచాన్ని గమనం చేయడం ద్వారా కూడా చాలా నేర్చుకోవచ్చు" అనే సందేశాన్ని అందించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత.
### మొత్తం 16మందికి రూ.10.72లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత



సీఎంఆర్ఎఫ్ సిక్కులను అందజేస్తున్న దృశ్యం

అనంతపురంరూరల్,సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతఅన్నారు. అనంతపురంలోనితనక్యాంప్,కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్,రాప్తాడుమండలాల్లోని మొత్తం16మందిలబ్దిదారులకు 10లక్షల 72వేల రూపాయల విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మెడికల్ కళాశాలల పేరుతో హడావుడి చేశారన్నారు. కానీ ఏ ఒక్కటి నిర్మించకుండా.. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు పీపీపీ మోడల్లో మెడికిల్ కళాశాలల నిర్మాణం చేపడితే ప్రైవేటు పరం చేస్తున్నారంటూ ప్రచారం మెదలు పెట్టారన్నా రు. ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రజ లకు మరింత దగ్గర చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుం టే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ప్రజల ఆరోగ్యం విషయం లో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో రిక్షామ్రోటర్ క్యాబ్ మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్, యజమానులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
ఆటో రిక్షా/మోటర్ క్యాబ్ /మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్, యజమానులకు 2025 -26వ సంవత్సరానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.15000 (పదిహేను వేల రూపాయలు) ఆర్థిక సహాయం అందించే పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం శనివారం విడుదల చేసిందని అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. డ్రైవర్ కం యజమానిగా ఉండే వ్యక్తి కుటుంబానికి 2025 -26వ సంవత్సరానికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడం జరుగుతుంది. ఆటో రిక్షా లేదా మోటార్ క్యాబ్ లేదా మ్యాక్సీ క్యాబ్ వాహన యజమాని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తి ఒకే కుటుంబానికి చెందిన వారే ఉండాలి. దరఖాస్తుదారు లేదా వారి కుటుంబ సభ్యునికి లైట్ మోటార్ వెహికల్ యొక్క డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. వాహనము ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే రిజిస్ట్రేషన్ అయ్యి ఉండాలి మోటార్ క్యాబ్/ మ్యాక్స్ క్యాబ్ విషయంలో వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫిట్నెస్ సర్టిఫికెట్, మోటార్ వాహన టాక్స్ కలిగి ఉండాలి. ఆటో రిక్షా విషయంలో నెల రోజుల లోపు ఫిట్నెస్ చేసుకోవాలి. ప్యాసింజర్ ఆటో రిక్షాలు మాత్రమే ఈ పథకానికి అర్హులు. గూడ్స్ ఆటో యజమానులు అర్హులు కాదు. వాహనము దరఖాస్తుదారుని ఆధీనంలో మాత్రమే ఉండాలి. ప్రతి దరఖాస్తుదారుడు ఆధార్ కార్డు కలిగి ఉండాలి, ప్రతి దరఖాస్తుదారు బిపిఎల్ లేదా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలి. ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు చేసుకునే అవకాశం మాత్రమే ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఇతర ఆక్యుపేషనల్ గ్రూప్స్‌లో లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అనర్హులు. దరఖాస్తుదు లేదా అతని కుటుంబ సభ్యులు ఎవరూ ప్రభుత్వ ఉద్యోగులు కారాదు. శానిటరీ పని చేయు వారి కుటుంబ సభ్యులకు మినహాయింపు ఇవ్వడమైనది. దరఖాసుదారుడు ఇన్కమ్ టాక్స్ ఎస్ఎస్సి అయి ఉండరాదు. నెలకి 300 యూనిట్లు లేదా అంత కంటే ఎక్కువ కరెంటు వినియోగించే వారు ఈ పథకానికి అనర్హులు. గ్రామీణ ప్రాంతాలలో మూడు ఎకరాలు వెట్/పది ఎకరాలు డ్రై ల్యాండ్, మున్సిపల్ ఏరియాలలో 1000 స్క్వేర్ మీటర్లు స్థలం ఉండే అభ్యర్థులు ఈ పథకానికి అనర్హులు. అర్హత కలిగిన ఆటో రిక్షా /మోటార్ క్యాబ్/ మ్యాక్స్ క్యాబ్ డ్రైవర్, యజమానులు సెప్టెంబర్ 17 నుండి 19 లోపు సంబంధిత గ్రామ సచివాలయం లేదా వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అందులో సూచించారు. ఈ దరఖాస్తులను సచివాలయము/ మండల జిల్లాస్థాయిలో తనిఖీ చేసి 22.09.2025లోపు అప్రూవ్ చేయబడును. అప్రూవ్ చేయబడిన దరఖాస్తుదారులు జాబితాను 24.09.25 లోపు ప్రకటించబడును. అర్హులైన దరఖాస్తుదారులకు 01.10.2025వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వారి చేతుల మీదుగా నగదు అందివ్వబడునని ప్రకటనలో తెలియజేశారు.

## 'ఆటోవాలా'తో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం
### -దశరాకు వాహన మిత్ర అమలుపై ఆటో డ్రైవర్లు సర్వత్రా హర్షం




సిఎం, డిప్యూటి సిఎం, మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టిఎన్‌టియుసి నాయకులు

అనంతపురం సెప్టెంబరు 13 ప్రభాతవార్త
ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం దశరా పండుగకు అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం పట్ల ఆ పార్టీ అనుబంధ సంఘమైన టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ల ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడలిలో వున్న దివంగత నేత ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వడ్డే వెంకటేష్, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పి.ఎల్. ఎన్.మూర్తిల ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లు పాలాభిషేకం చేపట్టి సిఎంకు, మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఆటో కార్మికులు నారాలోకేష్‌కు వినతిపత్రం అందజేసి తమ కుటుం బాలను ఆదుకోవాలని కోరగా అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత కూటమి ప్రభు త్వం వాహన మిత్ర అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశాడు. సిఎంతో పాటు డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారాలోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఫోటోల ఫ్లెక్సీ లను పట్టుకుని ఆటో డ్రైవర్లు తమ అనందాన్ని నృత్యాలు చేస్తూ పంచుకు న్నారు. ఈ మేరకు ఈ నెల 10న సూపర్‌సిక్స్ -సూపర్ హిట్ మహాసభ వేదికగా అనంత పురం జిల్లా కేంద్రం లో వాహన మిత్ర పథకం కింద ఆటోడ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తానని ప్రకటిం చడం ఎంతో అభినందనీయ మన్నా రు. ఈ కార్యక్ర మంలో ఆటో డ్రైవర్ల యూ నియన్ నాయకులు శ్రబు, రాజు, ఖాసీం, సోము, శ్రీరాములు, చాంద్, షేక్షా వలి, గోపి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధినివారణ టీకాలు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
బుక్కరాయసముద్రం,నార్పల మండలాల్లో 15 తేదీ నుండి అక్టోబర్ 15 వరకు నెలరోజులపాటు జాతీయ పశు వ్యాధి నివారణ పథకం కింద పశువుల్లో గాలికుంటు వ్యాది నివారణ టీకాలు వేయడం జరుగుతుందని డా,ఏ.వి రత్నకుమార్ సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్ర జ్వరం,నీరసం,నోటినుండి తీగలాగా చొంగ కారటం,నోరు కాలి గిట్ల మధ్యలో పుండ్లు రావటం,చూడి పశువులు ఈసుకుపోవటం లాంటి లక్షణాలు ఉంటాయన్నారు.వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోవుట,పనిచేసే పశువుల్లో పనిచేసే సామర్థ్యం తగ్గిపోవుట,పాలుతాగే దూడల్లో మరణాలు సంభవించడం,కొద్దిపాటి ఎండకి కూడ రోప్పటం ప్రతిరోజు ఉదయం చికిత్స నిర్లక్ష్యం చేస్తే పశవుల్లో మం ణాలు సంభవించడం జరుగుతుంది. పై నష్టాలను నివారించుటకు రైతులు తమ దగ్గర ఉన్న 4 నెలల పై పడిన అన్ని పశువులకు తప్పని సరిగా టీకాలు వేయించుకోవలసిందిగా కోరడ మైనది. ప్రతిరోజు ఉదయం 7గంటల నుండి 11 గంటలవరకు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి టీకాలు వేయడం జరుగుతుంది.గ్రామ స్థాయి సర్పంచులు,ఇతర ప్రజాప్రతినిధులు,నాయకులు,రైతులు పాల్గొని కార్యక్రమం పై అవగాహన కల్పించాలని కోరారు.

## రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన విఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు,ఉపాధ్యక్షులు



ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లును కలిసిన దృశ్యం.

గార్లదిన్నె సెప్టెంబర్ 13ప్రభాత వార్త:
ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ జోన్ లోని అనంతపురం జిల్లా నందు 7వ రాష్ట్రస్థాయి రెవిన్యూ క్రీడాలు మరియు సాంస్కృతిక ఉత్స వములు నవంబర్ నెలలో 7తేదీ నుంచి 9తేది వరకు జరుగుతాయని ఈ క్రీడలలో విఆర్ఏల నుంచి డిప్యూటీ కలెక్టర్ వరకు పాల్గొనవచ్చని ఏపీ ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు శనివారం నిర్వహించిన స్థానిక క్రీడాకారుల మీటింగ్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగాఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటే శ్వర్లును ఏపీఆర్ఎస్ఏ విఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు ఓబులేసు, జిల్లాఉపాధ్యక్షులు తలారి నాగరాజు,వాల్మీకి నాగరాజులు కలిశారు..

## పెళ్లి పేరుతో మోసం చేసిన యువకుడిపైన ప్రోక్సో కేసు నమోదు : రెండో పోలీస్ స్టేషన్ సిఐ శ్రీకాంత్ యాదవ్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్తఅనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం , గోరిదిండ్ల గ్రామానికి చెందిన బోయ పోతులయ్య అనే వ్యక్తి అనంతపురం కె ఎస్ ఆర్ కాలేజీ లో ఇంటర్ చదువుతున్న మైనర్ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకోవాలని ఈనెల 11వ వ తేదిన అనంతపురం నుంచి అమ్మాయిని ధర్మవరం కు తీసుకొని వెళ్ళాడు, శుక్రవారం అమ్మాయి తిరిగి వచ్చి సదరు పోతులయ్య పై ఇచ్చిన పిర్యాదు పై పోస్కో కేస్ నమోదు చేసి శనివారం రిమాండ్ కు పంపమని రెండో పోలీస్ స్టేషన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ చెప్పారు. అమ్మాయిలను మోసం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

## ఋషిస్పృంగ మహా ముని జ్ఞాపకార్థం అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
మండలకేంద్రంలోని శింగనమల క్రాస్‌వద్ద శనివారం 11వ వారం ఋషిస్పృంగ మహా ముని, శ్రీరంగరాయలు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్ యాదవ్ మాట్లాడుతూ.. అన్నదానానికి ఈడిగ చంద్ర, వడ్డే ఆది, శివపురం శ్రీకాంత్, గోవిందు రాయుని పేటకు చెందిన ఏకుల ఆది, మార్కెట్ నారాయణస్వామి, భాస్కర్‌రాయల్, రేకుల కుంట రమేష్ యాదవ్ సహకారం అందించారని పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి మండల పరిధిలోని శివపురం, బండమీదపల్లి, పోతురాజుకాలువ, చక్రాయుపేట, పెద్ద మట్లగొంది, చిన్నజలాలపురం, గోవిందురాయుని పేట, సోదనపల్లి గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలిపారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
స్థానిక 3 వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఆదివారం సెలవు కారణంగా శనివారమే హిందీ భాష దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఎం.పీ.శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, పాఠశాల, ప్రధానోపాధ్యాయురాలు జి.లావణ్య రామ్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు మన జాతి పితా మహాత్మా గాంధీ, ప్రేమ్ చంద్, సుమిత్ర నందన్ పంత్, ప్రసాద్, సోహాన్ లాల్ దివేది, కబీర్ దాస్, రాంధారి సింగ్ దినకర్, మీరా బాయ్, కేదార్ నాథ్ అగర్వాల్, ఇతర హిందీ కవి కవయిత్రుల గురించి చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకి ఆంగ్ల భాష చదువుతో పాటు మన జాతీయ భాషైన హిందీ భాష, విశిష్టతను గురించి పిల్లలకు తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరసన వారోత్సవాలు విజయవంతం చేయండి




మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త
ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అపరిష్కృత సమస్యల పరిష్కారానికై ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి నిరసన వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సి రాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నరసింహులు పిలుపునిస్తూ గత రెండు రోజులుగా పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నరసింహులు రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ ఆడిట్ కమిటీ కన్వీనర్ కోటగిరి వన్నప్ప జిల్లా నాయకులు బాలముద్దన్న కదిరప్ప ఆంజనేయులు ఓబులేషు ఒబన్న శంకర్ నారాయణ నాగరాజు సురేష్ వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ దుష్ప్రచారాలు నమ్మవద్దు.. ఎమ్మెల్యే పరిటాల సునీత

**- ఎన్టీఆర్ వైద్య సేవలు, మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేయడం లేదు - సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత - మొత్తం 16మందికి రూ.10.72లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే సునీత**



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో కొత్త నిర్మించే మెడికల్ కళాశాలలను, ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రైవేటు పరం చేస్తున్నారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లోని మొత్తం 16మంది లబ్దిదారులకు 10లక్షల 72వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, ముఖ్య మంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మెడికల్ కళాశాలల పేరుతో హడావుడి చేశారన్నారు. కానీ ఏ ఒక్కటి నిర్మించకుండా కూటమి ప్రభుత్వంపై విమర్శ లు చేస్తున్నారన్నారు. ఇప్పుడు పీపీపీ మోడల్లో మెడికిల్ కళాశాలల నిర్మాణం చేపడితే ప్రైవేటు పరం చేస్తు న్నారంటూ ప్రచారం మెదలు పెట్టారన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల్ని ప్రజలకు మరింత దగ్గ ర చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుంటే దానిపై కూడా విమర్శలు చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసు పత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పా రు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్



సమావేశంలో పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయా శాఖల పరిధిలో వచ్చిన సమస్యలకు సంబంధించిన వివరాలను తెలపాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తే తప్ప పరిష్కారం కాదు అనే సమస్యలను తెలపాలని సూచించారు. జిల్లాలో యూరియాకు సంబంధించి రోజు ఎంత డిమాండ్ ఉంది, ప్రస్తుతం సాగు జరుగుతోందా, రోజు ఎంత అవసరమవుతుంది, రైతు సేవ కేంద్రాలు పిఎసిఎస్ సొసైటీల ద్వారా యూరియాను అందిస్తున్నారా, వ్యవ సాయ, ఉద్యాన శాఖల పరిధిలో సచివాలయాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ఎంతమంది ఉన్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సత్యసాయి త్రాగునీటి పథకంకు సంబంధించిన సమస్యలు ఏమున్నాయి, ప్రస్తుతం అమలు జరుగుతోందా అంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అనంతరం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారు లు, ఎంపీడీ వోలు, తహసిల్దార్లు, తదిత రులతో సమీక్ష నిర్వహించడం జరుగు తుందని, ఇందుకు సంబంధించిన నోట్స్ శనివారంలోపు తయారుచేసి ఆయా శాఖల అధికారులు అందించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, సీపీఓ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్ఐసి డీఐవో రవిశంకర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డీడి ఉమాదేవి, ఏటీఎంఐపి పిడి రఘునాథ్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మనాయక్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిల్లా మిషన్ వాత్సల్య మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తీరని వేదన..ఆగని ప్రదక్షిణ

**: బోయరెడ్డిపల్లిలో వివాదంగా మారిన బంజరు భూమి**

**: అధికారుల్లో కొరవడిన జవాబుదారీ తనంతో ఘర్షణ వాతావరణం**



3 నెలల కిందట కల్లం దొడ్లలో అక్రమ సాగు



-జూన్ 16న జిల్లా స్థాయి పీజీఆర్ ఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న బాధితులు



మండల స్థాయి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న బాధితులు



బోయరెడ్డిపల్లిలో కొనసాగుతున్న ఆక్రమణల పర్వం

యాడికి(తాడిపత్రి), సెప్టెంబరు 13, ప్రభాతవార్తః ప్రజలకు సంబంధించిన ఎటువంటి సమస్యకైనా పరి ష్కారం చూపాల్సి న బాధ్యత గ్రామ, మండల స్థాయి అధికారులపైనే ఎక్కు వగా ఉంటుంది. వారు పట్టిం చుకోని పరిస్థితుల్లో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా వాటిని తిరిగి కింది స్థాయి అధికారులకే బదలాయిస్తు న్నారు. ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిందనే భావనతో కొందరు అధికారులు పరిష్కార చర్యలు తీసుకుంటుండగా..మరి కొందరు కుంటి సాకులతో పరిష్క రించినట్లుగా ఉన్నతాధికారులకు చూపిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో గత్యంతరం లేక అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. సంబంధిత మండల స్థాయి అధికారులను జవాబుదా రీగా చేయకపోవడంతో సామాన్యులకు వ్యయప్రయాసలు తప్పడం లేదు. మండల స్థాయి అధికారుల నిర్లక్ష్యం యాడికి మండల పరిధిలో ని బోయరెడ్డి పల్లిలో వివాదానికి దారి తీస్తోంది. పోలీసు రికార్డుల్లో సమస్యా త్మక గ్రామంగా పేరొందిన బోయరెడ్డిపల్లిలో బంజరు భూమి వివాదం మరోసారి ఘర్షణ వాతావరణానికి దారితీస్తుందేమోనని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఃకమలపాడు మజారాలోని బోయరెడ్డిపల్లి గ్రామానికి ఆనుకొని సర్వే నం. 398లో 16.55 ఎకరాల బంజరు భూమి కలదు. ఇం దులో 398-ఎ లో 5 ఎకరాలు మిగులు భూమి, 398-బి1 లో 9.67 ఎకరాలు అనాధీనం, 398-బి2లో 1.88 ఎకరాలు రమాదేవి పేరున రికార్డుల్లో నమో దై ఉంది. రెవెన్యూ రికార్డుల్లో అనాధీ నంలో ఉన్నట్లుగా నమోదైన 398- బి1లోని 9.67 ఎకరాల్లో గ్రామానికి చెందిన చాలా మంది రైతులు తమ పశువులకు సంబంధించిన పశుగ్రా సాలను, పేడ దిబ్బలను నిలువ చేసుకు నేందుకు 50 ఏళ్లకు పైగా వినియోగి ంచుకుంటున్నారు. ఈ క్రమంలో ఓ మాజీ సైనికొద్యోగి తనకు సైనిక కోటా కింద ఉచితంగా ప్రభుత్వం మంజూ రు చేసే భూమిని చూపాలని కలెక్టర్‌ను కోరడం, మండల పరిధిలోని బంజరు భూమిలో ఆయనకు కొంత భూమిని ఎంపిక చేయాలని మం డల స్థాయి అధికారులకు సూచించడం జరిగింది. ఈ నేపథ్యంలో మండల స్థాయి అధికా రులు 398-బి1లో ఇవ్వ డానికి ప్రతిపాదనలు పంపే ఎ దశలోనే గ్రామస్థుల అనుభవంలో ఉన్న కల్లం దొడ్లు పాక్షి కంగా తొలగింపునకు గురయ్యాయి. వెంటనే కొందరు గ్రామస్థులు జిల్లా స్థాయి పీజీఆర్ ఎస్‌లో ఈ ఏడాది జూన్ 16న ఫిర్యాదు చేయగా, ,ఫిర్యాదు చేసిన వారి భూమి మాత్రం మినహాయించి మిగిలిన భూమిలో ఆ మాజీ సైనికొ ద్యోగికి మంజూరు చేసేలా రెండు నెలల తర్వాత ఆగస్టు 14న స్థానిక రెవెన్యూ అధికారులు ఉన్నతాధికారులకు ప్రతి పాదనలు పంపారు. అయినప్పటికీ మినహాయింపుకు ప్రతిపాదనలు పంపిన భూమిలో కూడా అక్రమంగా సాగు చేశారని, అయినప్పటికీ అధికారులు నిలువరించడం లేదని బాధితులు వాపోతున్నారు. అధికారుల అలసత్వాన్ని నిరసిస్తూ బాధితులందరూ తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించే సన్నాహాలు చేస్తున్నారని వానదలు వినిపిస్తున్నా యి.

**: బాధితుల వేదన..!** బోయరెడ్డిపల్లిలో ఇటీవల వర్గ వైషమ్యాలు పెరిగి తరచూ ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి గ్రామంలో అధికారులు సున్నితంగా వ్యవహరించాల్సి ందిపోయి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని బాధిత రైతులు వాపోతున్నారు. మండలంలో మరోచోట బంజరు భూమి చూసి సదరు సైనికునికి ఇవ్వవచ్చు కదా అని కొందరు, అనుభవంలో ఉన్న రైతుల కల్లం దొడ్లను అన్నింటినీ మినహాయించి మిగిలిన భూమిని ఆయనకు మంజూరు చేయవచ్చు కదా అని ఇంకొందరు రైతులు వాదిస్తున్నారు. సదరు భూమిలో ఆ మాజీ సైనికునికి ఇవ్వాలని ప్రతిపాదించినట్లే మా అభ్యం తరాలను కూడా ఉన్నతాధికారులకు నివేదించమని అడిగితే ఇవేవీ పట్టని రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. శాంతి యుతంగా తమ సమస్యను పరిష్కరించమని చట్ట పరంగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా అనుభవంలో ఉన్న రైతులను తోసేసి ఏక పక్షంగా అధికారులు వ్యవహరించడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని వారు విమర్శిస్తున్నారు. రెవెన్యూ, పోలీసు ఉన్నతాధికారులు చొరవ చూపి ఈ సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తే తప్ప వివాదం సద్దుమణగదని స్థానికులు పేర్కొంటున్నారు.

# ఈ-పంట నమోదు తప్పనిసరి



ఈ పంట నమోదు చేస్తున్న అధికారులు

ఆత్మకూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

పి.యాలేరు గ్రామ పరిధిలోని రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు నమోదు కార్యక్రమం రైతుల పంట వద్దకు వెళ్లి ఫోటోలు తీసి ఈ పంట నమోదు రైతుసేవ కేంద్రం వ్యవసాయధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రం అధికారి నరసింహ మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు తప్పని సరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందించే రైతు సుఖీ భవ, ఫసల్ భీమా పలు ప్రభుత్వ పథకాలు అందాలంటే రైతులు తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ నెల 30 తేది లోపుల ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఈ పంట నమోదు ప్రామా ణికంగా తీసుకోనుంది. రైతులకు ఇన్సూరెన్స్ వర్తించాలంటే పంట నష్టం సంభవించిన రైతు ఈ పంట నమోదు చేసుకోవాలి. ఈ పంట నమోదు చేయించకపోతే ఎటువంటి ఇన్సూరెన్స్ వర్తించే అవకాశం లేదని పేర్కొన్నారు.

# తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**- డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి**



తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పి ఛైర్‌పర్సన్ తోపుదుర్తి కవిత భర్త తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి అకాల మరణం వైఎస్ఆర్‌సిపికి తీరని లోటని మాజీ డిసి ఎంఎస్ డైరెక్టర్ బొమ్మనశ్రీరా మిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మరణ వార్త తెలుసుకున్న బొమ్మనశ్రీరామిరెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాస్కర్‌రెడ్డి వైఎస్ఆర్‌సిపికి ప్రజలకు విశేష సేవలు అందించారని, అటువ ంటి నేతను కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట వైఎస్ఆర్‌షిపి నాయకులు ఆలూరు రమణారెడ్డి, శివపురం తిరుపతయ్య, రమణారెడ్డి, ఏకుల నాగేపల్లి హనుమ ంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి భౌతికగాయాన్ని సందర్శించిన మండల నాయకులు

**తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి మృతి తీరనిలోటు**



భాస్కర్‌రెడ్డికి నివాళు లర్పిస్తున్న మండల నాయకులు

ఆత్మకూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు మాజీ మండల అధ్యక్షుడు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి ఆకస్మికమృతి మండలానికి, పార్టీకి తీరని లోటని, అతని మరణంతో మండల ప్రజలు దిగ్భ్రాంతికి గురైన్నారని వైసీపీ నాయకులు అన్నారు. శుక్రవారం గుండెపోటుతో మృతిచెందిన నేపథ్యంలో ఆత్మకూరు మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు యన్నం ఫణిరెడ్డి, మండల యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, వాసుదేవరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మధు, నాగన్న, జయన్న, ఓబుళపతి, తదితరులు పాల్గోన్నారు

# మాజీ మంత్రి సాకే శైలజానాథ్‌కు అస్వస్థత



అపోలో ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న మాజీ మంత్రి డా.సాకే శైలజానాథ్

శింగనమల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ వైరల్ ఫీవర్‌తో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జ్వరంతో బాధపడుతున్నప్పటికీ జిల్లాలో ఇటీవల జరిగిన అన్నదాత పోరు కార్యక్రమంలో ఆయన చురుకుగా పాల్గొన్నారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్ త్వరగా కోలుకోవాలని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఆకాంక్షించారు.

# లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం - హైకోర్టు న్యాయమూర్తి రామకృష్ణప్రసాద్



లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి రామకృష్ణప్రసాద్



ఆలయ చరిత్రను తెలుసుకుంటున్న హైకోర్టు న్యాయమూర్తి

లేపాక్షి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి ఆలయ శిల్పకళ మహా అద్భు తమని ఏపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి రామకృష్ణప్రసాద్ పేర్కొన్నారు. శనివా రం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీదుర్గాపాపనాశేశ్వర వీరభద్రస్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చ కులు పూర్ణకుంభంతో దేవాలయం లోకి స్వాగతం పలికారు. అన ంతరం దేవాలయంలోని చవితివినాయకుడు, ఏడు పడగల నాగేం ద్రుడు, శ్రీకాళ హస్తి చరిత్ర, సీతమ్మ పాదం, అర్ధాంతరంగా ఆగిపో యిన కళ్యాణమండపం, అంతరిక్ష స్తంభాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దేవాలయంలోని శిల్పా లు, తైలవర్ణ చిత్రాలు మహా అద్భుతంగా వున్నాయని ఆయన కొని యాడారు.

ఆలయంలోని దుర్గాదేవి వీరభద్రస్వా ములకు ప్రత్యే క పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మర్యాదలతో వారిని ఘన ంగా సత్కరించారు. ఆ తరువాత నంది విగ్ర హాన్ని సందర్శించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా అద నపు జడ్జి శైలజ, పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, తదితరులు వున్నారు.

# అనంతపురం జిల్లా కలెక్టర్ గా శనివారం బాధ్యతలు స్వీకరించిన ఓ .ఆనంద్ వివిధ జిల్లా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన దృశ్యాలు









# అనంతపురం కొత్త జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం..







